క్లుప్తంగా

మేల్‌మరువత్తూర్‌కు భక్తుల పయనం



మేల్‌మరువత్తూర్ దేవాలయానికి తరలి వెళుతున్న ఆకివీడు ప్రాంత భక్తులు

ఆకివీడు: తమిళనాడులోని మేల్‌మరువత్తూర్‌లోని ఆది పరాశక్తి అమ్మవారిని దర్శించుకునేందుకు ఆకివీడు ప్రాంతం నుంచి భక్తులు శుక్రవారం అధిక సంఖ్యలో బయలుదేరారు. వివిధ ప్రాంతాల నుండి ఆదిపరాశక్తి మాలధారులు స్థానిక రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. ఇక్కడ నుంచి సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరారు. గత నెల రోజులుగా అమ్మవారి మాలధరించి, ప్రత్యేక పూజలు చేశారు.

షైనీకి రిపబ్లిక్‌డే పురస్కారం



కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కరాటే ఛాంపియన్ గంటా షైనీ

ఆకివీడు: కరాటే, స్పోర్ట్సులో తనదైన శైలిలో గోల్డ్‌మెడల్స్, చాంపియన్స్ సాధించిన గంటా షైనీకి రిపబ్లిక్ డే పురస్కారం దక్కింది. భీమవరంలో గురువారం నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో స్పోర్ట్స్ స్పెషల్ అప్రిసియేషన్ అవార్డును జిల్లా కలెక్టర్ ప్రశాంతి అందజేశారని షైని శుక్రవారం విలేకరులకు తెలిపారు. త్వరలో జమ్మూ కాశ్మీర్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించే నేషనల్ స్పైయ్ మార్షల్ ఆర్ట్స్ పోటీలకు తాను ఎంపికైనట్లు ఆమె తెలిపారు.

కాలువ గట్లు బలోపేతం చేస్తాం



ఉండి పరిధిలో బలహీనమైన కాలువగట్లను పరిశీలిస్తున్న డీఈఈ మూర్తి

ఉండి: ఉండి సబ్‌డివిజన్ ఇరిగేషన్ పరిధిలోని బలహీనంగా ఉన్న కాలువగట్లను ఈ వేసవిలో తప్పకుండా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని డీఈఈ పీఎస్‌వీవీఎస్ మూర్తి తెలిపారు. శుక్రవారం ఉండి శివారు పులుగుమ్మ కాలువకు గండిపడిన ప్రాంతాన్ని పరిశీలించిన డీఈఈ స్థానికంగా ఉన్న రైతులతో మాట్లాడి గట్టు పటిష్టం చేసేందుకు వెంటనే చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. రైతులు కోరుతున్నట్లే రివిట్‌మెంట్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతామని ఆయన తెలిపారు. అలాగే రైతులంతా నీటి ఎద్దడి లేకుండా వంతులవారీ విధానాన్ని గమనించాలని కోరినట్లు ఆయన తెలిపారు.

వృద్ధులకు భోజన వసతి



భీమవరంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

ఆకివీడు: డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు పుట్టిన రోజు సందర్భంగా భీమవరంలోని తాడేరు వృద్ధాశ్రమం వద్ద శుక్రవారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు వైఎస్సార్ సీపీ సేవాదళ్ మండల అధ్యక్షుడు యర్రా కేశవ చెప్పారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు చినమిల్లి వెంకటరాయుడు, నియోజకవర్గ సేవాదళ్ అ. ధ్యక్షుడు భాను ప్రసాద్, వాడపల్లి జగన్, అంబటి రమేష్, సమయమంతుల రామకృష్ణ, చింతాల ఏసురాజు పాల్గొన్నారని చెప్పారు. సేవాదళ్ ఆధ్వర్యంలో మండల, నియోజకవర్గ అధ్యక్షులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళుతూ, ప్రజలకు మెరుగైన సేవలందించే విధంగా కృషి చేయాలని చినమిల్లి కోరినట్లు ఆయన చెప్పారు.

అపరిచిత వ్యక్తుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి

నరసాపురం: చదవుకునే పిల్లలు అపరిచిత వ్యక్తుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని మండల న్యాయసేవాధికారంసంస్థకు చెందిన ఉచిత న్యాయవాదులు నారిన శ్రీనివాసరావు, గన్నాబత్తుల శివాజీచక్రవర్తి సూచించారు. శుక్రవారం రాజరాజేశ్వరి థియేటర్ వద్ద ఉన్న ఎస్సీ బాలికల హాస్టల్‌లో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞానసదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించినా, వారి చేష్టలు ఇబ్బందికరంగా అనిపించినా సమీపంలోని పెద్దలకు తెలియజేయాలన్నారు. అవసరమైతే ఈ విషయంలో మండల న్యాయసేవాధికారసంస్థ కూడా సహాయం అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీవీఎల్ పుట్టినరోజు వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అభిమానులు



పెదఅమిరంలో పీవీఎల్‌తో కేక్ కట్ చేయిస్తున్న మోషేనురాజు, ప్రసాదరాజు, సర్రాజు, రామరాజు

కాళ్ల: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు పుట్టినరోజు వేడుకలను గురువారం పెదఅమిరం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు, మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి సర్రాజు, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసరావు, ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్, వేండ్ర వెంకటస్వామి, గోకరాజు రామరాజు, గాదిరాజు సుబ్బరాజు, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మేడిది జాన్సన్ తదితరుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ప్రతిష్టను పెంచేలా డీసీసీబీ ద్వారా రైతులకు ఎన్నో సేవలు అందిస్తున్న పీవీఎల్ అభినందనీయులని వారు అన్నారు. అనంతరం పీవీఎల్ మాట్లాడుతూ తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పివీఎల్ నరసింహారావు దంపతులను గజమాలతో సత్కరించారు. నియోజవర్గంలోని ప్రజలు, కార్యకర్తలు, నాయకుల ప్రోత్సాహంతో ఉండిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరవేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పెన్మత్స ప్రసాదరాజు, వేగేశ్న జయరామకృష్ణంరాజు, సాగిరాజు హరివర్మ, కొత్తపల్లి రమేష్ రాజు, ఆకివీడు జెడ్పీటీసీ సభ్యుడు యండగండి శ్రీనివాసరాజు, కనుమూరి ఆనందవర్మ, మండల కన్వీనర్లు గణేశ్న రాంబాబు, పెన్మెత్స ఆంజనేయరాజు, గుండుగొలను ధనరాజు, కటిక శ్రీదే పాల్గొన్నారు.

వైఎస్ విగ్రహావిష్కరణ

కాళ్ల: మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్ర పాలనలో చేసిన సేవలను ఎప్పటికీ మరువలేమని డీసీసీబీ చైర్మన్ నరసింహరాజు అన్నారు. కాళ్ల గ్రామంలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కాళ్ల సొసైటీ అధ్యక్షులు



పీవీఎల్‌కు శుభాకాంక్షలు చెబుతున్న మంత్రి కారుమూరి

సుంకర భోగేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు ప్రోత్సాహంతో గ్రామంలో విగ్రహన్ని ఏర్పాటు చేశారు. ముందుగా పీవీఎల్ నరసింహరాజు శిలాఫలకాని ఆవిష్కరించారు. అనంతరం వేడుకగా వైఎస్ విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం వైఎస్సార్ సీపీ నాయకుడు సుంకర భోగేశ్వరరావును అభినందించారు. ఈ సందర్భంగా పీవీఎల్ పుట్టినరోజు సందర్భంగా నాయకులు కేక్ కట్ చేయించారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు, చీరలు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా పలువురు పార్టీ నాయకులను కాళ్ల సొసైటీ అధ్యక్షులు సుంకర భోగేశ్వరరావు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాంబాబు, జెడ్పీటీసీ సభ్యుడు పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, పెన్మెత్స విశ్వనాథరాజు, కలవపూడి సొసైటీ అధ్యక్షుడు పెన్మెత్స ప్రసాదరాజు, నిమ్మల వెంకటరత్నం, గనిశెట్టి బెనర్జీ, మాదాసు అబ్బులు, వడ్డికాసులు, రాజశేఖర్,



కాళ్లలో దుప్పట్లు పండ్లు పంపిణీ చేస్తున్న పీవీఎల్

నిమ్మల తాతా పండు, కృపవరం, పద్మారావు, నంద్యాల సీతారామయ్య, కేసిరెడ్డి మురళి, జవ్వాది కిషోర్, గుండు నాగేశ్వరరావు, గోళ్ల పండు, పుప్పాల పండు తదితరులు పాల్గొన్నారు.

పెద్దింటమ్మ సన్నిధిలో పీవీఎల్

ఆకివీడు: కోరిన కోర్కెలు తీర్చే అమ్మ కరుణకటాక్షాలు ప్రజలందరికీ ఉండాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. స్థానిక పెద్దింటి అమ్మవారి వార్షిక కల్యాణోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీఎల్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ అమ్మవార్లకు వార్షిక కల్యాణాలు చేయడం ద్వారా ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆర్థికాభివృద్ధితో జీవిస్తారని చెప్పారు. అనంతరం పీవీఎల్‌ను ఆలయ మర్యాదలతో, వేద పండితుల ఆశీర్వచనాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ బొమ్మారెడ్డి మాధవరెడ్డి, డైరెక్టర్ కుంట్ల చంద్రావతి దానయ్య, ఆవాల శ్రీనివాసరావు, వాసా పద్మావతి, సమయమంతుల హైమావతి, పట్టాభిరామయ్య, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మేకా పార్వతి, త్రిసభ్యకమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, పుప్పాల పండు, హరివర్మ, ప్రసాదరాజు, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పీవీఎల్ స్థానిక అభయాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం జలదుర్గా శక్తీశ్వరస్వామి వార్ల కల్యాణాన్ని భక్తులు తిలకించారు.

పాలకోడేరులో..

పాలకోడేరు: డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు పుట్టినరోజు సందర్భంగా పాలకోడేరు మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉద్యోగులు పెద అమిరం పార్టీ కార్యాలయంలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు, జెడ్పీటీసీ సభ్యురాలు పెద్దిశెట్టి లక్ష్మి తులసి, సుబ్రహ్మణ్యం, చేకూరి నరేంద్ర రాజు, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, దెందుకూరి వెంకటరాజు, కటిక శ్రీదేవి, పెన్మత్స శ్రీనివాసరాజు, దుండి అశోక్ బాబు, డాక్టర్ డీఆర్ స్వర్ణలత, పిన్నమరాజు పృథ్వీరాజు, చెల్లబోయిన పాపారావు, కలిదిండి కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

పీవీఎల్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

ఆకివీడు: డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు పుట్టిన రోజు సందర్భంగా ఆకివీడు మండలం నుంచికార్యకర్తలు, నాయకులు శుక్రవారం పెద అమిరం తరలివెళ్లారు. ఆయన కార్యాలయంలో జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీ సభ్యుడు యండగండి శ్రీను, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, కార్పొరేషన్ డైరెక్టర్లు జగ్గురోతువిజయ్‌కుమార్, మేకా పార్వతి, తంగి పుష్కరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే నగర పంచాయతీ వైస్ చైర్మన్ పుప్పాల పండు ఆధ్వర్యంలో నాయకులు, మాదివాడ వలంటీర్లు గజ మాలతో స్కరించారు.

నేటి నుంచి సత్తెమ్మ జాతర

ఉండి: మండలంలోని పెదపుల్లేరు గ్రామ దేవత సత్తెమ్మతల్లి అమ్మవారి 58వ వార్షికోత్సవ జాతర మహోత్సవాలు శనివారం నుంచి వచ్చే నెల 5 ఆదివారం వరకూ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కలిదిండి రామకృష్ణంరాజు (పెత్తందారు కృష్ణ), కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జాతర శనివారం ఉదయం 9 గంటలకు కలశ స్థాపనతో కార్యక్రమాలు ప్రారంభమవుతుందన్నారు. ప్రతీరోజు ఉదయం, సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు,ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వచ్చే నెల 6న ఆలయ ప్రాంగణంలోనే జాతర ముగింపు సందర్భంగా అఖండ అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్టాపనోత్సవం

వీరవాసరం: మండలంలోని తోలేరులో నవగ్రహ విగ్రహాల ప్రతిష్టాపనోత్సవంలో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహాలకు ధాన్యాది, జలాది, పంచగ్రవ్యాది వాసాలను నిర్వహించారు. ప్రతిష్టలో భాగంగా ప్రత్యేక హోమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠలో భాగంగా నిర్వహిస్తున్న పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో భోగిరెడ్డి శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు.

జమున మృతి తీరని లోటు

ఆకివీడు: సినీ నటి జమున మృతి ప్రేక్షకలోకానికి తీరలని లోటని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి షేక్ వలీ, వినియోగదారుల సంఘ జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి బంగారయ్య శుక్రవారం సంతాపం తెలిపారు. ఈ మేరకు వారు ఓ ప్రకటన విడుదల చేశారు. 180 చిత్రాలకు పైగా నటించి, అభినవ సత్యభామగా పేరొంది, తొలితరం కథానాయకులందరితో నటించారని తెలిపారు. ఆమె మృతి తీరని లోటని పేర్కొన్నారు.

రోడ్డు భద్రత అందరి బాధ్యత

డీఎస్పీ బి.శ్రీనాథ్



ఆర్టీసీ డిపోలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాల్లో మాట్లాడుతున్న డీఎస్పీ బి.శ్రీనాథ్

భీమవరం(ప్రకాశం చౌక్): రోడ్డు భద్రతను అందరు బాధ్యతగా తీసుకుని ప్రయాణించాలని భీమవరం డీఎస్పీ బి.శ్రీనాథ్ సూచించారు. 34 వ రోడ్డు భద్రతా వారోత్సవాల ప్రారంభోత్సవ సభ భీమవరం ఆర్టీసీ డిపోలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఎస్పీ బి. శ్రీనాథ్ మాట్లాడుతూ వాహనాలను నడుపుతున్న సమయంలో కచ్చితంగా భద్రత నియమాలు పాటించాలన్నా రు. నిర్లక్ష్యంగా ఉంటే భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని మన కోసం మన ఇంటివద్ద కుటుంబం ఎదురుచూస్తూ ఉంటుందని వాహనదారులు దృష్టిలో పెట్టుకోవాలన్నారు. ద్విచక్రవాహనం నడపేవారు ఖచ్చితంగా హెల్మెట్ ధరించడం తోపాటు ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ఆర్టీసీ డ్రైవర్లు శిక్షణ తీసుకున్న వారు కావడం నిబంధనలు పాటించడంవల్ల ఆర్టీసీబస్సులకు సంబంధించి ప్రమాదాలు చాలా తక్కువగా ఉంటాయన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఎక్కువ మంది ప్రయాణికులు ఉంటారు కాబట్టి డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండి ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. బస్సు నిర్వహణలో ఆర్టీసీ అధికారులు ఎప్పటికప్పుడు దృష్టి పెట్టి గ్యారేజీ సిబ్బందికి సూచనాలు ,సలహాలు ఇస్తూ బస్సులు మంచి కండిషన్‌లో ఉండేలా చూడాలన్నారు. జిల్లా ప్రజారవాణా అధికారి ఎ.వీరయ్య చౌదరి మాట్లాడుతూ రోడ్డు భద్రత విషయంలో ఆర్టీసీ ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి బస్సులను మంచి కండిషన్‌లో ఉంచి ప్రయాణికులకు రవాణా సేవలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం డిపో మేనేజర్ ఎస్ గిరిధర్ కుమార్, జిల్లా పర్సనల్ ఆఫీసర్ గీతా వాణి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధికారులతో ఎట్ హోం



జిల్లా అధికారులతో జరిగిన ఎట్ హోం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ప్రశాంతి

భీమవరం(ప్రకాశం చౌక్): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో గురువారం రాత్రి ఎట్ హోమ్ కార్యక్రమం నిర్వహించారు. చక్కని ఆహ్లాదకరం వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ దంపతులు పి. ప్రశాంతి, ఢిల్లీ రావులు ఎట్ హోమ్ కార్యక్రమానికి విచ్చేసిన అధికారులు, వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు నిర్వహించిన మ్యూజికల్ చైర్ పోటీలు వంటి కార్యక్రమాల్లో జిల్లా అధికారులు అందరూ ఆనందంగా గడిపారు. నృత్య కార్యక్రమాలు, పాటల పోటీల కార్యక్రమాలు ఎంతో ఉల్లాసంగా జరిగాయి. అలాగే జిల్లా అధికారులు స్టేజిపై పాటలు కూడా పాడారు. కార్యక్రమంలో ఎస్పీ యు.రవిప్రకాష్, జాయింట్ కలెక్టర్ జేవీ మురళి, నరసాపురం సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ , జిల్లా రెవెన్యూ అధికారి దాసి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎలక్ట్రీషియన్ డే వేడుకలు



ఎలక్ట్రీషియన్ డే వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: ఎలక్ట్రీషియన్ డే పురస్కరించుకుని శుక్రవారం భీమవరం నవ చైతన్య ఎలక్ట్రికల్ వర్కర్స్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భీమవరం లో బైక్ ర్యాలీ నిర్వహించారు. తదనంతరం మెంటేవారి తోటలోని సీపీఎం కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుమార్ ఎలక్ట్రికల్ అండ్ సానిటరీషాప్ అధినేత ప్రమోద్ ,అంబికా ఎలక్ట్రానిక్స్ అధినేత మహేందర్ , జై భవాని ఎలక్ట్రికల్ అధినేత చేతన్ , శివశ్రీ ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్ అధినేత కె.దుర్గారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా ఎలక్ట్రికల్ ప్లంబింగ్ వర్కర్స్ పడే సమస్యలు మాకు తెలుసని వారికి మా ద్వారా ఎలాం సహాయ సహకారాలు కావాలన్నా ఎప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. దుండి శామ్యూల్ రాజ్, కరేళ్ల శ్రీనివాస్, కొముజు వెంకట పెద్దిరాజు, రామిరెడ్డి రాజేంద్రకుమార్ (చిన్ని), ఎం.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆటలపై కూడా దృష్టి సారించాలి



స్పోర్ట్స్ మీట్‌లో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ సుబ్బరాజు

సాక్షి, భీమవరం: విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు కూడా ముఖ్యమైనవని అడిషనల్ ఎస్పీ సుబ్బరాజు, డీఈఓ వెంకటరమణ అన్నారు. భాష్యం స్కూల్లో శుక్రవారం నిర్వహించిన జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏ చిన్న ఆట అయినా మనసు పెట్టి ఆడాలని సూచించారు. ఆటలో గెలుపు ఓటములు సహజమని, ప్రయత్నంలో విజయాలను సాధించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో యూవీ రాజు, ఏఎస్‌రెడ్డి, కె.హనుమంతరావు, కె.జగన్‌మోహనరావు, ఎ.విశాలక్ష్మి, డి.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వాసవీ శాంతి థాంలో నగరేశ్వరునికి భస్మాభిషేకం

పెనుగొండ: అఖిల భారత శ్రీవాసవీ పెనుగొండ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాసవీ శాంతిథాంలో శుక్రవారం నగరేశ్వరునికి భస్మాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. వాసవీ శాంతిథాంలో 90 అడుగుల పంచలోహ వాసవీ మాత విగ్రహ నాల్గవ ప్రతిష్టాపనోత్సవాలు కనుల పండువగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ద్వాదశ జ్యోతిర్లింగాలను ఒకే ప్రాంతంలో ఏర్పాటు చేసి ప్రత్యేక మందిరాన్ని నిర్మించి ప్రతిష్ఠించారు. జ్యోతిర్లింగాలతో పాటు పెనుగొండ నగరేశ్వరుని ప్రతిష్ఠించారు. ప్రతిష్ఠించిన నగరేశ్వరునికి శుక్రవారం 50 కేజీల భస్మంతో భస్మాభిషేకం నిర్వహించారు. అనంతరం 108 నాగవల్లి పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో పాల్గొనడానికి తమిళనాడు, కర్ణాటక, ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు కేరళ రాష్ట్రాలనుంచి భక్తులు భారీగా తరలి వచ్చి అమ్మవారికి దర్శనం చేసుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయడంతో పాటు అన్న ప్రసాదం పంపిణీ చేస్తున్నారు. పూజా కార్య క్రమాల్లో క్షేత్ర పీఠాధిపతి కృష్ణానంద పురి స్వామీజీ పర్యవేక్షణలో ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ పీఎస్ గోవిందరాజులు, ఉమా దంపతులు పాల్గొన్నారు.

ముగ్గురికి ఏడాది జైలు శిక్ష

సాక్షి, భీమవరం: మోటార్ సైకిల్ దొంగతనం కేసులో ముగ్గురు ముద్దాయిలకు ఏడాది జైలు శిక్ష విధిస్తూ సెకెండ్ ఏజెఎఫ్‌సీఎం డి.ధనరాజు తీర్పు చెప్పినట్లు భీమవరం టూటౌన్ సీఐ బి.కృష్ణకుమార్ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. భీమవరం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనాల్లో వీరవాసరం గ్రామానికి చెందిన జి.లక్ష్మి వెంకట చైతన్య, సీహెచ్ రామకృష్ణ,మేడిది దుర్గా సత్య ప్రసాద్‌లను గణపవరం ఎస్సై వెంకటేశ్వరరావు అరెస్ట్ చేసి వాహనాలను స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపర్చారు. విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో ముద్దాయిలకు జైలు శిక్ష విధించారన్నారు.

ఎలక్ట్రికల్, ప్లంబింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

నరసాపురం: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నరసాపురంమండలం పెదమైనవానిలంక గ్రామంలో ఉన్న డిజిటల్ భవనంలో నిరుద్యోగులకు ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు నరసాపురం సబ్‌కలెక్టర్ ఎం.సూర్యతేజ చెప్పారు. శిక్షణ పూర్తయిన తరువాత ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రయత్నాలు చేస్తామని చెప్పారు. ఆసక్తి ఉన్న వారు నరసాపురం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో పేర్లు నమోదు చేయించుకోవాలని చెప్పారు. 96667 71746, 79814 08883కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలని సూచించారు.

నేటి నుంచి అండర్ 14, 17, 19 రోప్ స్కిప్పింగ్ పోటీలు

సాక్షి, భీమవరం: భీమవరంలోని బ్రౌనింగ్ జూనియర్ కళాశాలలో 66వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల అండర్ 14, 17, 19 బాల బాలికల రోప్ స్కిప్పింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు బ్రౌనింగ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ప్రెసిడెంట్ మేడిది జాన్సన్ శుక్రవారం తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచి ఈపోటీలకు సుమారు 500 మంది విచ్చేస్తారని తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న క్రీడాకారులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

పట్టణ సమాఖ్య సర్వసభ్య సమావేశం

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం పట్టణ సమాఖ్య సర్వసభ్య సమావేశం శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి 63 సమాఖ్యలకు చెందిన ఓబీలు హాజరై ఎల్‌ఎఫ్‌లకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యకర్గ అధ్యక్షులు చీకట్ల దైవ కృపమణి, కార్యదర్శిగా మాదిరెరెడ్డి అనంతలక్ష్మీ, కోశాధికారిగా దత్తు శివరంజని, ఉపాధ్యక్షులు యర్రా పార్వతిదేవి, సహయ కార్యదర్శిగా అలబాని కల్యాణిలను ఎన్నుకున్నారు. సీఎంఎం నానిబాబు, ఎల్‌హెచ్ సుధాకర్ పాల్గొన్నారు.

ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలి

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



దేగాపురం గ్రామంలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ లబ్ధి గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్: ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని భావించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని యనమదుర్రు గ్రామ పంచాయతీలోని దేగాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సంక్షేమ పథకాలు అందుతున్నాయో? లేదో? ఆరా తీసి గత మూడున్నరేళ్లుగా ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమ లబ్ధి గురించి వివరించారు. అదే సమయంలో పలువురు గ్రామంలో చిన్నపాటి సమస్యలను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దృష్టికి తీసుకురాగా అక్కడ ఉన్న వివిధ శాఖల అధికారులు సమస్యలను చర్చించి పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్ర ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 3648 కిలో మీటర్లు పాదయాత్ర చేసి అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకుని నవరత్నాలను రూపొందించి గత మూడున్నరేళ్లలోనే 98 శాతం పైగా హామీలను నెరవేర్చరన్నారు. గ్రామంలో సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్‌లను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అదే విధంగా సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించామన్నారు. గ్రామస్తులకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించేందుకు జలజీవన్ మిషన్ ద్వారా సుమారు రూ. 2 కోట్లతో పనులు ప్రారంభించామన్నారు. గ్రామంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా మూడున్నరేళ్లలో సుమారు రూ. 15 కోట్లు సంక్షేమ లబ్ధి చేకూరిందన్నారు. నియోజకవర్గంలో పేదల ఇళ్ల కోసం 300 ఎకరాలు సమీకరించి సుమారు 15 వేల మంది లబ్ధి దారులకు ఇళ్ళ పట్టాలు మంజూరు చేశామన్నారు. జిల్లా కేంద్రంగా ఉన్న భీమవరం పట్టణాన్ని అన్ని వసతులతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ సభ్యులు కాండ్రేగుల నరసింహరావు, నరసాపురం జిల్లా మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమా బాల, తహసీల్దార్ వై.రవికుమార్, ఎంపీడీఓ రామచంద్ర ప్రభు, సర్పంచ్ బూరబత్తుల రామ్మూర్తి, ఉప సర్పంచ్ తిరుమల విజయరామ్, కోఆప్షన్ సభ్యులు బద్దా శాంతారామ్, చినిమిల్లి వెంకటరాయుడు, కోడే యుగంధర్, చినిమిల్లి నాగన్న, నామన మహేష్ పాల్గొన్నారు.